క్లుప్తంగా

సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన



రెంటచింతల: రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన చేస్తున్నారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెంటాల గ్రామంలో మాచర్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి. అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలంటూ ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, చెల్లెలు జె. నాగమణి, పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రచారం చేపట్టి మాట్లాడారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ ప్రస్తుతం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలన్నా సీఎం జగన్‌ను మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీహెచ్ కిరణ్‌కుమార్, ఉప సర్పంచ్ గాలి లక్ష్మారెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, దుర్గిమార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ పి. నాగలక్ష్మి, పార్టీ నాయకులు జువ్వాజి సాంబిరెడ్డి, పేరం పెద సీతారామిరెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, ఇగుటూరి శ్రీనివాసరెడ్డి, రోజర్ల రామారావు, నవులూరి రంగారెడ్డి, చింతా శివారెడ్డి, కె మరియదాసు తదితరులున్నారు.

చింతపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



కారెంపూడి: మండలంలోని చింతపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రతి గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ గడప గడపకు తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. గడచిన ఐదేళ్లలో పేదలు ఆర్థిక ప్రమాణాలు మెరుగయ్యాయని, ఇదే విధమైన అభివృద్ధి కావాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి లంకా నాగేశ్వరరావు, తాళ్లపోగు అచ్యుతరావు, వేంపోగు క్రాంతి, దేవదానం, లంకా సంసోను. వేంపోగు పుల్లయ్య పాల్గొన్నారు.

జగన్ మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయండి

వైఎస్సార్‌సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతునాయక్



వెల్దుర్తి: మాచర్లలో సోమవారం జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతు నాయక్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో వేలాది మంది గిరిజనులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. గిరిజనుల పట్ల సీఎం జగన్ ఎంతో అభిమానంతో ఉన్నారని, వారికి అన్నీ రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ బహిరంగ సభకు మండలంలోని అన్ని తండాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



పిడుగురాళ్ల: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని 18వ వార్డు కౌన్సిలర్ జోగిపర్తి సుజాత, ముక్కంటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని 18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సయ్యద్ ఆరీఫ్, చికెన్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాలభాను విద్యార్థుల ప్రతిభ

కారెంపూడి: స్థానిక బాలభాను విద్యార్థులు ఏడుగురు కారెంపూడి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్‌ఎం మహాలక్ష్మి తెలిపారు. విద్యార్థిని వేముల జ్యోత్స్న మూడవ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. మాస్టర్ ఈకే స్వచ్ఛంద ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపుతో ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. ప్రతి ఏటా స్థానిక ఆదర్శ పాఠశాలతో పాటు ఇతర రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రవేశం పొందేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయినులను సంస్థ నిర్వాహకులు సీహెచ్ శివానందం, విష్ణుప్రియ అభినందించారు.

సంక్షేమంతో ప్రగతి బాట

- గోగులపాడులో అభివృద్ధి పరుగులు
- నవరత్నాల ద్వారా రూ. 16.94 కోట్లు పంపిణీ
- మారిన గ్రామ మౌలిక స్వరూపం

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెలు ప్రగతి బాటలో పయనిస్తున్నాయి. సచివాలయ వ్యవస్థలో అన్ని రకాల పథకాలు ఇంటి ముంగిటకే వస్తున్నాయి. గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన అన్ని మౌలికసదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. అభివృద్ధి పనులు వేగంగా జరగుతున్నాయి. దీంతో ప్రజలు తమ ప్రాంతంలో వచ్చిన మార్పులను బేరీజు వేసుకుంటున్నారు. గత ప్రభుత్వానికి..ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనిస్తున్నారు.



గురజాల: మండల పరిధిలోని గోగులపాడు గ్రామంలో అభివృద్ధి పరుగులు తీసింది. గత పాలకులు ఆ గ్రామంలో కనీసం ఒక్క సిమెంటు రోడ్డు వేసిన దాఖలాలు ఎక్కడా లేదు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు తీసేలా చర్యలు చేపట్టారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు పాఠశాలలు, వైద్య శాలలు, రహదారులు, మంచి నీటి వసతులు వంటి ఎన్నో రకాల సౌకర్యాలు జగనన్న హయాంలో చేకూరాయి. గ్రామం అంతా ఎటు చూసినా సిమెంటు రోడ్లు, డ్రెయిన్లతో దర్శనమిస్తున్నాయి. కోట్లాది రూపాయలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అనేక రకాల అభివృద్ధి పనులు గ్రామ మౌలిక స్వరూపాన్ని మార్చేసింది. మొత్తం గ్రామ రూపం అతి తక్కువ కాలంలో మారిపోవడంతో వివిధ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో అభివృద్ధి పనులు ఇలా...

- నాడు–నేడు ద్వారా పాఠశాలల్లో 17 పనులకు 59.31 లక్షలు
- 1 సచివాలయ భవన నిర్మాణం కోసం రూ.25 లక్షలు
- 1 రైతు భరోసా కేంద్రం నిర్మాణం కోసం రూ.21.80 లక్షలు
- 1 విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనం నిర్మాణం కోసం రూ.20.80 లక్షలు
- 7 ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మాణం కోసం రూ.95 లక్షలు
- 8 గ్రావెల్ రహదారుల కింద రూ.14 లక్షలు
- జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేసి నీటిని అందించేందుకు రూ.1 కోటి 89 లక్షల 60వేలు నిధులు సమకూర్చారు. పనులు జరుగుతున్నాయి.
- 1 ప్రభుత్వ భవన నిర్మాణం కొరకు రూ. 10 లక్షలు

గ్రామంలో సంక్షేమం ఇలా...

- 332 మందికి అమ్మ ఒడికి 1.49 కోట్లు
- 191 మందికి జగనన్న విద్యాదీవెనకు రూ.68.15 లక్షలు
- 153 మందికి జగనన్న వసతి దీవెనకు రూ. 24.52 లక్షలు
- 524 మందికి రైతు భరోసా ద్వారా రూ. 2.55 కోట్లు
- 386 మందికి క్రాపు ఇన్సురెన్సు కింద రూ.26.36 లక్షలు
- 528 వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ. 5.12 కోట్లు
- 153 మందికి వైఎస్సార్ చేయూత కింద రూ 69 లక్షలు
- 56 మందికి ఇంటి నివేశన స్థలాలు మంజూరు

కాసు మహేష్‌రెడ్డి చొరవతోనే అభివృద్ధి



వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తీసుకున్న ప్రత్యేక చొరవ కారణంగా గ్రామంలో అభివృద్ధి జరిగింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సమస్యలు తెలుసుకుని ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు చేపట్టారు. గ్రామంలో అభివృద్ధి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చొరవతోనే జరిగింది. – రిక్కల వెంకటేశ్వరరెడ్డి, గోగులపాడు

ఏళ్ల తరబడి సమస్యకు మోక్షం



గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు కాసు మహేష్ రెడ్డి మోక్షం కలిగించారు. గతంలో చిన్న పాటి వర్షం కురిసిన రహదారులు గుంతలు మయంగా ఉండేవి కానీ నేడు ఆ పరిస్థితి లేదు. ప్రతి కాలనీలో, ప్రతి వీధిలో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ వంటివి ఏర్పాటు చేసి పాలనా సౌలభ్యం గ్రామంలోనే ఉండేలా చర్యలు చేపట్టారు. – నంద్యాల రామిరెడ్డి, గోగులపాడు



గోగులపాడు గ్రామంలో నిర్మించిన సచివాలయం



గోగులపాడు గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



గోగులపాడు గ్రామంలో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్



గోగులపాడు గ్రామంలో పాలవెల్లువ కేంద్రం

సంక్షేమ సారథి జగనన్నను ఆశీర్వదించండి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



రెంటచింతల: రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ సారథి సీఎం జగనన్నను ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంచికల్లు గ్రామంలో ప్రచార రథంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రోడ్‌షోకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, సోసైటీ ప్రెసిడెంట్ పింగళి వెంకట రామిరెడ్డి, మాజీ సర్పంచ్ గీదా సీతారామిరెడ్డి, నెవలి పెద్దనాగిరెడ్డి, లింగిరెడ్డి కోటిరెడ్డి, గోగుల వెంకటేశ్వరరెడ్డి, మేకపోతుల పేర్రెడ్డి, మాచర్ల యాకోబు, రాపోలు శ్రీను, చల్లా చిన్నబ్బాయి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జగనన్న

ఎమ్మెల్యే పీఆర్కే సతీమణి రమాదేవి

వెల్దుర్తి: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ళు గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారికి, మహిళలకు ఎంతో మేలు చేశారని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి అన్నారు. ఆదివారం మండలంలోని పిచ్చయ్యబావి తండాలో మండలపరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వజ్రాల మల్లయ్య, మోదుగుల వెంకటరెడ్డి, పిన్నెల్లి వెంకటరెడ్డి, భూమిరెడ్డి రామాంజిరెడ్డి, చపారపు లచ్చిరెడ్డి, చిన్ని నాయక్, అంజినాయక్, హనుమంతునాయక్, మంత్రునాయక్, నాగేశ్వరరావు నాయక్, కొండలు, గంటాలు, అంకులు, దాసు, సీమోను, లింగాల రాఘవాచారి తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీలో 40 వడ్డెర కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

కారెంపూడి: మాచర్లలో జరిగిన వడియరాజుల (వడ్డెర్ల) ఆత్మీయ సమావేశంలో కారెంపూడి మండలానికి చెందిన 40 వడ్డెర కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారందరికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. గతంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా వడ్డెర్లకు రాజకీయంగా వైఎస్సార్‌సీపీ అధిక ప్రాధాన్యం కల్పించిందని, ఎంఎల్‌సీగా చంద్రగిరి ఏసురత్నం, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా పల్నాడుకు చెందిన దేవళ్ల రేవతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆర్థికాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసి మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రభుత్వ విప్ పీఆర్కే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్, కారెంపూడికి చెందిన వివిధ హోదాల వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 30 కుటుంబాలు చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

గురజాల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీ నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం వస్తుందన్నారు. న్యాయవాది ఎం సాగర్ బాబుతో పాటు పలువురు మహిళలు, యువకులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, పాశం హనిమిరెడ్డి, కె అనిల్‌కుమార్, వై.జె నారాయణ ఉన్నారు.

సంక్షేమ పాలనకే పట్టం కట్టాలి

- వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



కోనంకి గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ

పిడుగురాళ్ల రూరల్: పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే పాలనకే పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోనంకి, పాతగణేశునిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణం నుంచి కోనంకి గ్రామం వరకు 50 ట్రాక్టర్లతో మాజీ జడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఊసరవెల్లిలా రోజుకో రంగు మారుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పట్టం కట్టండి

పిడుగురాళ్ల రూరల్: రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమానికి పట్టం కట్టాలని గురజాల వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని పందటివారిపాలెం, కామేపల్లి, జానపాడు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది పేద ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం

గురజాల: ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఉద్యోగులు ఆసక్తి చూపారు. గురజాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజక వర్గ స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాలకు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది కోసం కేంద్రాలను ఏర్పాటుచేశారు. దీంతో ఆదివారం పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, హోం ఓటింగ్‌లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఆదివారం 1171 మందికి పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఇవ్వగా సమయం ముగిసేసరికి 902 మంది సద్వినియోగం చేసుకున్నారు.



ఉద్యోగులను మాత్రమే లోపలికి పంపుతున్న పోలీసులు

ఎండ వేడిమికి ఇబ్బందులు పడ్డా ఓటర్లు : ఒక పక్క ఎండ వేడిమి తీవ్రంగా ఉండడం, మరో వైపు ఉక్కపోతతో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్యూలైన్‌లో ఎండ వేడికి తట్టుకోలేక పలువురు ఉద్యోగులు సొమ్మసిల్లి పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే వైద్య సేవలు అందించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

144 సెక్షన్ అమలు : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని గురజాల డీఎస్పీ పల్లపురాజు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే వారు మాత్రమే కళాశాలలోకి అనుమతించారు. అదేవిదంగా వంద మీటర్ల మేరకు బయట వ్యక్తులను ఎవరిని ఉంచకుండా సీఐ టి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్ఐలు బి అనంత కృష్ణ, సుందర్ రాజన్ బందోబస్తు చేపట్టారు.